క్లుప్తంగా

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన చిరుమర్తి



కరుణాకర్‌రెడ్డిని హరీశ్‌రావుకు పరిచయం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : మాజీ మంత్రి టీ.హరీష్‌రావును శుక్రవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హైదరాబాద్‌లో కలిశారు. ఆయన వెంట నార్కట్‌పల్లి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

నిధుల మంజూరుపై హర్షం



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సోలిపురం గ్రామస్తులు

మునుగోడు: మండలంలోని సోలిపురం వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆ గ్రామ ప్రజలు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సోలిపురం గ్రామానికి వెళ్లే మార్గంలో వాగు ఉండడంతో వర్షంకాలంలో ఆ రోడ్డు వెంట రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. దీంతో వాగుపై వంతెన నిర్మించాలని దాదాపు 20 ఏళ్లుగా ఆ గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకున్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వంతెన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించడంతోపాటు వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించగా అధికారులు టెండర్ పిలిచారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో సోలిపురం మాజీ సర్పంచ్ నకరకంటి యాదయ్య, తదితరులు ఉన్నారు.

ఎంజీయూ వీసీకి సన్మానం



వీసీని సన్మానిస్తున్న క్రీడాకారులు

నల్లగొండ టూటౌన్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నందుకు ఎంజీయూ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు, క్రీడాకారులు శుక్రవారం వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాతీయ స్థాయి క్రీడాకారులు ప్రవళిక, సింధు, రాజేశ్వరి, అఖిల, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ హరీష్‌కుమార్, ప్రొఫెసర్ సోమలింగం, డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

కవి, రచయిత బుచ్చిరెడ్డికి..

కనగల్ : ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా మండలంలోని చినమాదారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రముఖ కవి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిని ఎంఈఓ పద్మ ఘనంగా సన్మానించారు. ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బుచ్చిరెడ్డి ఇరవై సంవత్సరాలుగా విద్యార్థుల కోసం ఎన్నో పుస్తకాలు రాశారు. ఇటీవల ఆయన రాసిన బంతిపూలు పిల్లల కథల పుస్తకానికి రాయలసీమ నుంచి బాల సాహిత్య పురస్కారం కూడా పొందారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు దేశిడి రజిత, మధుసూదన్, నరేందర్ రెడ్డి, వాసు, శ్రీరాములు, జూనియర్ అసిస్టెంట్ సరిత, సీఆర్పీ సంపూర్ణ పాల్గొన్నారు.

పండ్ల తోటల పరిశీలన

తిప్పర్తి : వేసవిలో నర్సరీలో మొక్కలను జాగ్రత్తగా కాపాడుకోవాలని డీఆర్‌డీఏ ఏపీడీ నర్సింహారావు అన్నారు. తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో రైతులు నాటుకున్న పండ్ల తోటలు, నర్సరీని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని, పని అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. నర్సరీల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని, వేసవిలో క్రమం తప్పకుండా నీరు పోయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఓ శిరీష, ఈసీ జుల్ఫేకర్ అలీ, కార్యదర్శి అరవింద్‌రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తున్న తహసీల్దార్

శాలిగౌరారం: మండల కేంద్రంలో ఎస్సెస్సీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యంగలి రామకృష్ణ సహకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీని శుక్రవారం తహసీల్దార్ యాదగిరి ప్రారంభించారు. కార్యక్రమంలో చైత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యంగలి రామకృష్ణ, శాలిగౌరారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, బుడిగె శ్రీనివాసులు, రాపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్లు లేక అవస్థలు!

- ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు కరువు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, మహిళా సిబ్బంది



కేతేపల్లిలోని ఎంపీడీఓ, తహసీల్దారు కార్యాలయాల ఆవరణ

కేతేపల్లి: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దాదాపు పది ప్రభుత్వ శాఖల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. కేతేపల్లి మండలంలోని 16 గ్రామ పంచాయతీలు, ఆవాస గ్రామాల నుంచి ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు. కానీ ఇక్కడ సామూహిక మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితిలో మూత్రశాలలు, మరుగుదొడ్ల కోసం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. దీంతో అందులో పని చేసే మహిళా సిబ్బంది బాధలు వర్ణనాతీతం.

ఐదెకరాల విస్తీర్ణంలో..

కేతేపల్లిలో ఇరవై ఏళ్ల క్రితం ప్రభుత్వం సుమారు ఐదెకరాల స్థలాన్ని కొనుగోలు చేసింది. ప్రజలకు ఒకేచోట అన్ని రకాల సేవలు అందించాలనే ఉద్దేశంతో కొనుగోలు చేసిన ఆ స్థలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలలను ఏర్పాటు చేసింది. అందులో మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, రైతు వేదిక, వన నర్సరీ, ఆయుర్వేద వైద్యశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్, నీటిపారుదల శాఖ కార్యాయాలకు పక్కా భవనాలు నిర్మించారు. వీటిలో గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ, తహసీల్దారు కార్యాలయాలు, రైతు వేదిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు నిర్మించే సమయంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు. అయితే వీటి నిర్వహణ ఎవరూ పట్టించకోక పోవడంతో శిథిలావస్థకు చేరి ఉపయోగించేందుకు పనికిరాకుండా పోయాయి.

చేతులు శుభ్రం చేసుకోవడానికి కూడా నీటి కరువు..

మండల పశువైద్యాధికారి, వ్యవసాయ అధికారి, ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయాల్లో అసలు మరుగుదొడ్లు నిర్మించలేదు. దీంతో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి, ముఖ్యంగా మహిళా సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. కనీసం చేతులు శుభ్రం చేసుకునేందుకు కూడా నీటి వసతి లేకపోవడంతో పక్క ఉన్న కార్యాలయాల నుంచి నీరు తీసుకువచ్చి వాడుకుంటున్నారు. ఆయా కార్యాలయాల్లో పనుల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిత్యం వస్తుంటారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు తహసీల్దారు కార్యాలంలోకి మార్చిన తర్వాత కార్యాలయానికి వచ్చే రైతుల సంఖ్య బాగా పెరిగింది. ఇక్కడ సామూహిక మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో మండల కేంద్రం దాటాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఆవరణలో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి



కేతేపల్లిలోని ప్రభుత్వ కార్యాలయల సముదాయంలో పబ్లిక్ టాయ్‌లెట్లు అందుబాటులో లేవు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి వచ్చిన పని కాకుండానే అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తోంది. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామూహిక మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చాలి.

– పి.జానకిరాములు, కొత్తపేట

ఈజీఎస్ నిధులతో నిర్మిస్తాం



ఈజీఎస్ కింద మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి అనుమతులు కోరుతూ ఇటీవల డీఆర్‌డీఓకు ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణ పనులు చేపడతాం. ఈ పనులను గ్రామ పంచాయతీ పర్యవేక్షణలో నిర్మించాల్సి ఉంటుంది. నిర్మాణం పూర్తయిన తర్వాత పంచాయతీకి ఈజీఎస్ నుంచి నిధులు మంజూరవుతాయి.

– బి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ, కేతేపల్లి

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

చిట్యాల: పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో జరిగిన పదో తరగతి తెలుగు వార్షిక పరీక్షకు శుక్రవారం వంద శాతం విద్యార్థులు హాజరయ్యారు. మండలం వ్యాప్తంగా 433 మంది విద్యార్థులకు గాను 433 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ పానుగోతు సైదానాయక్ తెలిపారు.

నార్కట్‌పల్లి : మండలంలో మొత్తం ఐదు సెంటర్లలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 608 మంది విద్యార్థులకు గాను 606 మంది హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి నర్సింహ తెలిపారు.

కేతేపల్లి: మండలంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చెరుకుపల్లి పరీక్ష కేంద్రంలో 142 మందికిగాను 141 మంది, కేతేపల్లిలో 241 మందికి గాను 241 విద్యార్థులు హాజరయ్యారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాందీపని ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం 401 మంది విద్యార్థులకు గాను 401 మంది పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ అంబటి అంజయ్య తెలిపారు.

శాలిగౌరారం: మండలంలో మూడు పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. శాలిగౌరారంలో రెండు, మాధారంకలాన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. మండలవ్యాప్తంగా మొత్తం 278 మంది విద్యార్థులకుగాను 276 మంది పరీక్షలకు హాజరయ్యారు.

తిప్పర్తి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతం జరిగాయి. మండల వ్యాప్తంగా మొత్తం 251మంది విద్యార్థులకు గాను 250 మంది హాజరైనట్లు ఎంఈఓ నర్సింహనాయక్ తెలిపారు.



కేతేపల్లి : విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తున్న ఇన్విజిలేటర్లు

చండూరు : మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయి. మొత్తం 634 మంది విద్యార్థులకు అందరూ పరీక్షకు హాజరయ్యారు.

పది పరీక్షకు ఒకరు గైర్హాజరు

మునుగోడు: పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం 407 మంది విద్యార్థులు తెలుగు పరీక్ష రాయాల్సి ఉండగా ఒకరు గైర్హాజరయ్యారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని హైస్కూల్, ఆదర్శ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. రెండు కేంద్రాల్లో 266 మంది విద్యార్థులకు గాను అందరూ పరీక్షకు హాజరయ్యారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని హైస్కూల్ సెంటర్‌లో 180, ఆదర్శ పాఠశాలలో 165 మంది విద్యార్థులకు పరీక్షకు ఏర్పాటు చేశారు. మొత్తం 345 మంది విద్యార్థులకు గాను మొదటి రోజు తెలుగు పరీక్షకు ఆదర్శ పాఠశాల సెంటర్లో ఒకరు గైర్హాజరు అయ్యారు.

'ఆశా'లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కనగల్ : కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు పారితోషికాల స్థానంలో రూ.26 వేల కనీస వేతనం నిర్ణయించాలని, ఆశాలను మూడో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ కనగల్ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కనగల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన చేపట్టి మండల వైద్యాధికారి డా.రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కట్ట స్వర్ణ, హేమలత, స్వప్న, ముత్యాలమ్మ, రాధ, కవిత, జీవనజ్యోతి ఎల్లమ్మ, సునీత కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

కట్టంగూర్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట చేపట్టిన ధర్నాలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్వేతకు అందజేశారు. కార్యక్రమంలో చెరుక జానకి, మండల అధ్యక్షురాలు చెవుగోని ధనలక్ష్మి, శోభ, శైలజ, శ్రీదేవి, మంగమ్మ, విజయలక్ష్మి, ధనమ్మ, పార్వతమ్మ, సుజాత ఉన్నారు.

ఆశా వర్కర్ల ధర్నా

చిట్యాల: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల పీహెచ్‌సీ ఎదుట శుక్రవారం ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఆశా కార్యకర్తల ధర్నాకు బీజేపీ జిల్లా నాయకుడు చికిలంమెట్ల అశోక్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ ఆశా వర్కర్ల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంగుల జయమ్మ, పోశబోయిన సైదమ్మ, పుష్పలత, భాగ్యమ్మ, లక్ష్మీ, రేణుక, నీరజ, సైదమ్మ పాల్గొన్నారు.



కనగల్ : పీహెచ్‌సీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలు

నాంపల్లి : ఆశా వర్కర్లకు కనీస వేతనం అందించాలని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆశా కార్యకర్తలతో కలిసి స్థానిక వైద్యాధికారి భవానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో చిత్ర మమత, యాదమ్మ, అరుణ, సోదమ్మ, శంకరమ్మ, అంజమ్మ, పద్మ ఉన్నారు.

మర్రిగూడ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ వద్ద ఆశా కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మెడికల్ అధికారిణి డాక్టర్ శాలినికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు సల్వోజు రామలింగాచారి, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, మంజుల, రాణి, పందుల పద్మ, లవంగి తబిత, ఎస్‌కె.సైదాబి, మేరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య, కళాశాల చైర్మన్ గుండెబోయిన లింగయ్యయాదవ్, కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్యయాదవ్ ప్రిన్సిపాల్ దారా యాదగిరి, కరస్పాండెంట్ గుండెబోయిన రవికుమార్‌యాదవ్, అధ్యాపకులు జుబేర్, ఖాన్, యాదగిరి, శేఖర్, మల్లేష్ లక్ష్మణ్, రమ్య, సుకన్య, రమణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు మొండిచేయి'

నల్లగొండ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీలకు మొండిచేయి చూపిందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రకారం రూ.50 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా రూ.11,405 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, బొర్ర సుధాకర్, పాలడుగు నాగార్జున, పర్వతాలు, షణ్ముఖ, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

మునుగోడు: కుటుంబ పోషణ కోసం సాకుతున్న మేకలు వరుసగా చనిపోతున్నాయని మనస్థాపానికి గురైన మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మునుగోడు మండలంలోని జక్కలవారిగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దోటి తిరుపతమ్మ(50) తన భర్త లింగయ్యతో కలిసి కొన్నేళ్లుగా మేకలను సాకుతూ కుటుంబాన్ని పోషిస్తోంది. కొన్ని రోజులుగా మేకలు వరుసగా చనిపోతుండడంతో మనస్థాపానికి గురైంది. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి భర్త లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు



కంటి పరీక్షలు చేయించుకుంటున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి: ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలంలోని రాయపురంలో ఉషోదయ హెల్త్‌కేర్ చారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, కేతేపల్లి ఎస్ఐ శివతేజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బొజ్జ సుందర్, బొజ్జ చినవెంకులు, జాల వెంకట్‌రెడ్డి, బి.దయాకర్ రెడ్డి, బి.సంజీవరెడ్డి, కె.మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నల్లగొండ టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె.కృష్ణవేణి అన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి చరిత, ఉద్యానశాఖ అధికారి శ్వేత, ఏపీడీలు శారద, సరిత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలోని సంతోష్‌నగర్ అంగన్‌వాడీ టీచర్ దాడి అరుణ ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ అవార్డుకు ఎంపికయింది. నల్లగొండలోని టీఎన్‌జీఓ భవనంలో శుక్రవారం నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఇంటిగ్రేటెడ్ చిల్డ్రన్ డెవలప్‌మెంట్ సర్వీస్ విభాగంలో అరుణకు ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ అవార్డును డీడబ్ల్యూఓ కృష్ణవేణి అందజేశారు.

మర్రిగూడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమంలో మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రం-3 టీచర్ ఆర్.రజితకు బెస్ట్ అంగన్‌వాడీ టీచర్ అవార్డును చింతపల్లి సీడీపీఓ సక్కుబాయి అందజేశారు. ఈ సందర్భంగా రజితను శాలువాలు, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద ఉన్నారు.



మర్రిగూడ : అంగన్‌వాడీ టీచర్ రజితను సన్మానిస్తున్న సీడీపీఓ సక్కుబాయి

క్షయ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం

నల్లగొండ టౌన్ : క్షయ రహిత జిల్లా కోసం సమష్టిగా కృషి చేద్దామని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా క్షయ నివారణ కార్యాలయ ఆవరణలో రివర్ నిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు ఎస్తర్, రవిప్రకాష్, సుధ, రమేష్, హరికృష్ణ, లావణ్య, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



చండూరు : మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి

చండూరు : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు కావొస్తున్నా ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 24 నుంచి వచ్చేనెల 3వ తేదీ వరకు ఆరు గ్యారంటీల దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించి తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయల వద్ద ధర్నాలు చేస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని, ప్రజాకోర్టులో దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముదిగొండ ఆంజనేయులు, మున్సిపాలిటీ అధ్యక్షుడు పందులసత్యం గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, బొబ్బల మురళీమనోహర్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, బూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

కేతేపల్లి: నీరు లేక పంటలు ఎండిపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని కొండకిందిగూడెం, చెర్కుపల్లి గ్రామాల్లో సాగు నీరందక ఎండిపోయిన పంట పొలాలను కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, గడ్డం వేణుగోపాల్ రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, చినేని జానయ్య, విజయలక్ష్మి, కూరెళ్లి వెంకటేశ్వర్లు, జటంగి సైదులు, లింగాల నరేష్, ఎల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

చండూరు : మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ప్రభుత్వ ఐటీఐ కళాశాలను చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ భూమిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ వెంట చండూరు ఆర్డీఓ శ్రీదేవి, ఎంపీడీఓ బండారు వెంకటయ్య, తహసీల్దార్ దశరథ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

నల్లగొండ : ఉగాది, రంజాన్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. పట్టణంలోని పాతబస్తీలో ఉన్న గడి మసీదును శుక్రవారం ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సందర్శించి ముస్లిం మత పెద్దలతో మాట్లాడారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని ముఖ్య కూడళ్లు, బాగా రద్దీగా ఉండే ప్రాంతాలను ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు.

వాహనాల తనిఖీ

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ శివారులో గల 65 నంబరు జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ శాఖల పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారని అందిన సమాచారంలో చండూరు, నల్లగొండ, నకిరేకల్ డివిజన్‌లకు చెందిన దాదాపు 50 మంది పోలీసులు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు హైదరాబాద్ వైపు వెళ్లే ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి గంజాయి పట్టుబడలేదని తెలిసింది.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

సంక్షిప్త సమాచారం

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 19వ వార్డులో గల వివిధ కాలనీల్లో మట్టి రోడ్ల గుంతలు పూడ్చడానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కొంగరి సైదులు, మంగలిపెల్లి కిషన్, యాదగిరి, కందుల సంపత్, గొంగిడి స్వామి, వెంకన్న తదితరులు ఉన్నారు.

ప్రచార పోస్టర్ విడుదల

చిట్యాల: కరెన్సీపై డాక్టర్ బీఆర్.అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని కోరుతూ ఈ నెల 26వ తేదీన బీఆర్ అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార శేఖర్ కోరారు. చిట్యాలలో శుక్రవారం చలో ఢిల్లీ ప్రచార పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జిట్ట స్వామి, దాసరి నర్సింహ, కోనేటి ఎల్లయ్య, అజారుద్దీన్, గాదె ఎల్లేష్, జిట్ట మల్లేష్,సైదులు, రమేష్, జిట్ట శేఖర్, అన్వర్, గండమల్ల శంకర్, పాషా, సోములు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

రామగిరి(నల్లగొండ): పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం వర్తింపజేయాలని కోరుతూ ఈ నెల 24న ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం చర్లపల్లి వినాయక నగర్, అంబేద్కర్ నగర్, ఆర్జాలబావి ఇండస్ట్రియల్ ఏరియాలో సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, గౌరీదేవి మధుసూదన్, మిరియాల శ్రీవాణి, రాజేష్, రాపోలు సరస్వతి పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ లైట్లు అందజేత

గట్టుప్పల్ : మండలంలోని వెల్మకన్నె గ్రామానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధుల నుంచి 28 ఎల్‌ఈడీ లైట్లను మంజూరు చేశారు. ఆ లైట్లను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్ గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నూర్ మహ్మద్, టేకుమట్ల నాగేష్, చాపల మారయ్య, కంపె దుర్గయ్య, యాదగిరిరెడ్డి, పెంటయ్య, శ్రీరాములు, రమేష్, పాపయ్య, మల్లయ్య, శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడి ఆదాయం రూ.20 లక్షలు

చండూరు : మండలంలోని తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగియడంతో శుక్రవారం ఆలయ అధికారులు హుండీ లెక్కింపు నిర్వహించారు. స్వామివారికి వివిధ రూపాల్లో దాదాపు రూ.20 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ అంబటి నాగిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గున్‌రెడ్డి రమణ, రామలింగారెడ్డి, డైరెక్టర్లు బోయపల్లి రాములు, జిల్లా నర్సింహ, కూరపాటి వెంకటమ్మ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

నాంపల్లి : మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బీజేవైఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో లింగస్వామి, శ్రీకాంత్, అనిల్,రాజు తదితరులు ఉన్నారు.

23న రైతు సంఘం మహా సభలు

మర్రిగూడ : చింతపల్లిలో ఈ నెల 23న జరుగనున్న రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కోశాధికారి బుర్ర శేఖర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

శ్మశానవాటిక పరిశీలన

నకిరేకల్ : దళితుల శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు కోరారు. పట్టణంలో సీపీఎం ప్రజా సమస్యల సర్వేలో భాగంగా చీమలగడ్డలోని శ్మశానవాటిని పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాకుంట్ల నర్సింహ్మా, వంటెపాక కృష్ణ, పుట్ట పరమేషం, ఆదిమ్ల ప్రవీణ్, వంటెపాక జమదగ్ని తదితరులు ఉన్నారు.

పంట పొలాల పరిశీలన

చిట్యాల: రాష్ట్ర బడ్జెట్‌లో రైతాంగానికి తగిన నిధులు కేటాయించలేదని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి విమర్శించారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ పరిధిలో ఎండిన వరి పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అర్రూరి శ్రీను, మండల అధ్యక్షుడు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

అటవీ దినోత్సవం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఎన్జీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన వృక్షశాస్త్ర అధిపతి కంబాలపల్లి శివరాణి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ అటవీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యావరణవేత్త సురేష్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కాపాడాలని కోరారు. కార్యక్రమంలో వృక్షశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరవింద, డాక్టర్ పాతూరి సిద్దేష్ గౌడ్, వి.శిరీష, డాక్టర్ దేవరశెట్టి కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పనులను అడ్డుకున్న నిర్వాసితులు

మర్రిగూడ : తమకు ఇంటి స్థలాలతోపాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేస్తూ శివన్నగూడ రిజర్వాయర్ పరిధిలోని నర్సిరెడ్డిగూడెం భూ నిర్వాసితులు శుక్రవారం పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న డీఈ ఖాసీం, ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి నిర్వాసితులకు నచ్చజెప్పడంతో నిరసన విరమించారు.